SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 28 | బుధవారం, 17 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 28 | WEDNESDAY, JUNE 17, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పారదర్శకంగా యరియా పంపిణీ

• ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇంటినుంచే బుకింగ్ • ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులకు లబ్ధి • క్యూ లైన్లు కట్టాల్సిన దుస్థితి రాకుండా నిర్ణయం • వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2



## అవినీతి అనకొండ

• ల్యాండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ నరహరి ఇంట్లో ఏసిబి సోదాలు • భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు గుర్తింపు • నరహరి ఇంటితో పాటు 9చోట్ల తనిఖీలు • ఇంట్లో రూ.1.54 కోట్ల నగదు, రూ.5.04 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు • బ్యాంకు ఖాతాలో రూ.2.29 కోట్లు.. • 1.3 కిలోల బంగారం, 8 కిలోల వెండి ఆభరణాలు, భార్య పేరున రెండు బ్యాంకు లాకర్లు ఉన్నట్లు గుర్తించిన ఏసీబీ అధికారులు



హైదరాబాద్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరిని ఏసీబీ అరెస్ట్ చేసింది. నరహరి ఇంటితో పాటు మరో 9చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఈ సోదాల్లో భారీగా అక్రమాస్తులను గుర్తించినట్లు తెలిపారు. నరహరి ఇంట్లో రూ.1.54కోట్ల నగదు, రూ.5.04 కోట్ల విలువ చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంకు ఖాతాలో రూ.2.29 కోట్లు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. 1.3 కిలోల బంగారం, 8 కిలోల వెండి ఆభరణాలు, భార్య పేరున రెండు బ్యాంకు లాకర్లు, కారు ఉన్నట్లు అధికారులు తేల్చారు. రంగారెడ్డి జిల్లాల్లో 5 ఓపెన్ ప్లాట్లు, మహేశ్వరంలో 1.24 ఎకరాల వ్యవసాయ భూమి, మిగతా 2లో..

# సన్నాల సాగుకు సర్కారు తోడు

## సబ్సిడీపై విత్తనాలు.. ఎరువుల పంపిణీకి యాప్!

• సన్నరకం వరి విత్తనాలు రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచండి • సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించండి • వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినయోగం పెరగాలి • వ్యవసాయ వర్సిటీ నోడల్ ఏజెన్సీగా సాంకేతిక సహకారం • వ్యవసాయరంగంపై ఉన్నతస్థాయి సవిక్షలో సిఎం రేవంత్ సూచన



హైదరాబాద్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):


ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశిరచారు. అగ్రికల్చర్ యనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యరియా పంపిణీ మిగతా 2లో..

## నా మానసపుత్రిక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'

• ఇది ఆరంభం మాత్రమే.. • 'ఎక్స్' వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్ • రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో నేడు ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ స్కూల్‌ను రేపు(బుధవారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన ఎక్స్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. 'భారతదేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది'.. అన్నది ఇకపై ఒక నినాదం మాత్రమే కాదు.. కళ్ల ముందు కనిపించే నిజం. ఆ నిజానికి మిగతా 2లో..






జీ7 సదస్సుకు ప్రధాని మోదీ..

## ట్రంప్‌తో కరచాలనం



ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలుసుకున్నారు. దాదాపు 16 నెలల తర్వాత ప్రత్యక్షంగా కలుసుకున్న వీరిద్దరూ ఆత్మీయంగా పలకరించుకోవడం అంతర్జాతీయ వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జీ7 సదస్సు ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశంలో మోదీ, ట్రంప్ ఒకరితో ఒకరు కరచాలనం చేసుకుని కాసేపు మాట్లాడుకున్నారు. గతేడాది ఫిబ్రవరి తర్వాత వీరిద్దరూ కలుసుకోవడం ఇదే మొదటిసారి. సదస్సులో వీరిద్దరూ పక్కపక్కనే కూర్చున్నారు. నేడు ఇరువురు నేతలు సమావేశం కాబోతున్నారు. భారత్-అమెరికా సంబంధాలు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, భద్రతా అంశాలు, ప్రాంతీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించబోతున్నట్టు సమాచారం.

## తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు

• తెలంగాణ అభివృద్ధిపై మాకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు • తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది • హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం • అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం • రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, జూన్16: తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో మిగతా 2లో..



## బీఆర్ఎస్ స్కీంలు.. కాంగ్రెస్ స్కామ్‌లు

• కరోనాలో కూడా కెసిఆర్ రైతుబంధు ఏనాడూ ఆపలేదు • రేవంత్‌ను ముమ్మాటికీ ఎగవేతల రేవంత్ అంటాను • కేసులు పెట్టినా భయపడేది లేదన్న బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

కరీంనగర్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ.19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదుతో పాటు 'సర్'పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్‌లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి లాంటి స్కీంలను మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
17 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 28
Follow:

## అవినీతి అనకొండ

(మొదటి పేజీ తరువాయి)

పుప్పాలగూడలో ఓ అపార్ట్‌మెంట్ ఉన్నట్లు గుర్తించారు. నార్సింగిలోని అపార్ట్‌మెంట్‌లో రెండు ఎ'లాట్లు, రాజేంద్రనగర్‌లో మరో ఎ'లాట్, గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో జీప్లస్ 3 భవనం, ఛత్రినాకలో మడంతస్తుల భవనం ఉన్నట్లు ఏసీబీ తేల్చింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.13.05 కోట్లు అని.. బహిరంగ మార్కెట్‌లో రూ.150 కోట్లకు పైనే ఉంటుందని అధికారులు వెల్లడించారు. నగరంలోని నరహరి నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన ఆఫీసులు, బంధువులు, అత్యంత ఆప్తుల ఇళ్లలో ఎసిబి బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని దాదాపు 10 విభి న్న ప్రాంతాలలో ఈ దాడులు కొనసాగుతు న్నాయి. తనిఖీల్లో కీలకమైన భూమి పత్రాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు, నగదు, బంగారు ఆభరణాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## గచ్చిబౌలి స్టేడియంలో రగ్బీ ప్రీమియర్ లీగ్

**లాంఛనంగా ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి**

హైదరాబాద్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

హెచ్.ఎస్. బి.సి రగ్బీ ప్రీమియర్ లీగ్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలోని ప్రారంభోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రగ్బీ ఆట కోసం ఇక్కడికి విచ్చేసిన ఆటగాళ్లకు, కోచ్‌లకు, అధికారులకు, ఫ్రాంచైజీ యజమానులకు, భాగస్వాములకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. రగ్బీ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించడానికి జి.ఎమ్.ఆర్ స్పోర్ట్స్ హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. 6 పురుషుల జట్లతో పాటు 4 మహిళల జట్లు ఈ ఈ లీగ్‌లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు . ఇది రగ్బీ ఆటకే కాకుండా భారతదేశంలో మహిళా క్రీడల అభివృద్ధికి కూడా ఒక ముఖ్యమైన ముందడుగని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమాన్ని సాకారం చేయడానికి కలిసి పనిచేసిన జి.ఎమ్.ఆర్ స్పోర్ట్స్, రాహుల్ బోస్, రగ్బీ ఇండియా, ఫ్రాంచైజీ యజమానులు, స్పాన్సర్లు, బ్రాడ్‌కాస్టర్లు, భాగస్వాములందరికీ మంత్రి విషెస్ తెలియజేశారు. క్రీడలను ప్రోత్సహించే, యువ అ'లథెట్లకు స్ఫూర్తినిచ్చే భారతదేశ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే ప్రతి ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి సోనీ బాలాదేవి, నిర్వాహకులు పాల్గొన్నారు.

## అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్

- ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు
- సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం
- బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి

మంచిర్యాల, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆరఎస్ శ్రేణులు, కార్మిక సంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నా రు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గు బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికు లతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు త మకు ఉందని ఈ సందర్భంగా కవిత అన్నా రు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు క నీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించ కుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్ప డుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. అన్నలు తమ పార్టీలో కూడా ఉన్నారన్నారు. కార్మికులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరిస్తే.. ఊరుకునే ప్రసక్తే లేదని, అవసరమైతే న్యాయపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ.. 'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆరఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్న లు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవా రు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆరఎస్‌లోనే ఉన్నారు.

# సన్నాల సాగుకు సర్కారు తోడు

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### నా మానసపుత్రిక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'

సాక్ష్యం ఆరుట్లలోని 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'. మేధావుల సలహాలు, విజ్ఞుల సూచనలతో తెలంగాణ విద్యా వ్యవస్థ చరిత్రను విప్లవాత్మక సంస్కరణలతో తిరిగి రాయాలన్న నా సంకల్పానికి రూపమే తెలంగాణ పబ్లిక్ స్కూల్ అని రాసుకొచ్చారు. చరిత్ర పుటల్లో కలిసిపోతున్న సర్కారు బడి ప్రజా పాలనలో నేడు మళ్లీ పూర్వ వైభవాన్ని మించిన వైభవంతో, సకల సౌకర్యాలతో, ఆధునిక వసతులతో, పిల్లల మేధో వికాస్ క్షేత్రంగా నిలవబోతోంది. తెలంగాణ బిడ్డల పాలిట సరస్వతీ కటాక్ష ఆలయంగా రూపుదిద్దుకున్నది. ఆకలి తీర్చి, అక్షరాలు నేర్పి, ఆటను ప్రోత్సహించి పిల్లల్లో మనోవికాసం వికసించేలా, మట్టిలో మాణిక్యాలను తీర్చి దిద్దే సకల హంగులతో రూపుదిద్దుకున్న నా మానస పుత్రిక ఈ పాఠశాల. 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'కు రూపం ఇచ్చే కార్యంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. విద్యార్థులకు అభినందనలు. ఆరుట్లలో ఆవిష్కృతమవుతున్న నేటి ఈ 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఆరంభం మాత్రమే. తెలంగాణ వ్యాప్తంగా భవిష్యత్తులో వంద తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను నెలకొల్పడం తదుపరి మా కర్తవ్యం' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.



# తాము అడ్డుకుంటేే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్టానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్'1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామిలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. ఢిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. ఎంఎంటీఎస్ ఫేజ్'2కు నాడు కేసీఆర్ సహకరించలేదు. అయినప్పటికీ ప్రధాని చేతులవిదుగా ప్రారంభించాం. తెలంగాణకు రాదనుకున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సాధించాం. రాష్ట్రాల్లో ఏ పార్టీకి చెందిన ప్రభుత్వాలు ఉన్నా అందరికీ కేంద్రం సహకారం అందిస్తోంది. మోదీ ఇస్తుంటే కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారనడం దిగజారుడు రాజకీయాలని మండిపడ్డారు. 50ఏళ్లు వడ్డీ లేకుండా రాష్ట్రానికి ఇటీవల సాస్కీ రుణాలను కేంద్రం మంజూరు చేసింది. మసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు ఏడీబీ రుణానికి కేంద్రం ఎన్వోసీ ఇచ్చింది. ఎన్‌సీడీసీ ద్వారా పదేళ్లుగా తెలంగాణకు రూ.లక్ష కోట్లు మంజూరు చేశాం. ధాన్యం కొనుగోళ్లకు రూ.37వేల కోట్లు మంజూరు చేసి.. ఇప్పటికే రూ.34వేల కోట్లు అందించాం అని కిషన్‌రెడ్డి వివరించారు. తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. మెట్రో రైలు ప్రాజెక్ట్ ఆపాలని తానేందుకు చెబుతానంటూ ఈ సందర్భం గా అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఒక లక్షా 75 వేల కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి మా బాధ్యత' అని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏవి అవసరం లేదన్నారు.

# బీఆర్ఎస్ స్కీంలు.. కాంగ్రెస్ స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కారు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ. 12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్టాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమిషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమిషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడన్నారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆరఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున్న కాంగ్రెస్‌కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆరఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వద్దుకొనే తెలివిలేని రేవంత్ బీఆరఎస్‌ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆరఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పిటీసీ, ఎంపిపి స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరని అన్నారు. రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్‌రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీఎంబర్స్‌మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30 లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవలం 16 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్టాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆరఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందంచినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమిషన్ చేపడుతుందని, దీనిపై బీఆరఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలన్నారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆరఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. ఈ సమావేశమంలో బీఆరఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, శేఖర్ గౌడ్, స్వామిరెడ్డి, ఏకానందం, నాయిని వెంకట రెడ్డి, రవీంధర్ రెడ్డి, వెంకన్న, మహిపాల్, రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యూరియా పంపిణీ

- ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇంటినుంచే బుకింగ్
- ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులకు లబ్ధి
- క్యూ లైన్లు కట్టాల్సిన దుస్థితి రాకుండా నిర్ణయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కామారెడ్డి, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

రైతులకు పారదర్శకంగా యరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ.. క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం13.22 లక్షల యరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్ద రైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.

## ఆర్అండ్‌బిలో కాంట్రాక్టర్లకు బకాయిలు

- యాదగిరిగుట్టకు సంబంధించి రూ.350కోట్లు పెండింగ్
- కాంట్రాక్టర్లతో చర్చించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

గత బిఆరఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లతో పనులు చేయించి బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట నిర్మించామని గొప్పలు చెబుతున్నారని, గుట్ట బిల్లులు కూడా రూ.350 కోట్లు బకాయిలు పెట్టారన్నారు. మంగళవారం తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్‌ను చర్చలకు ఆహ్వానించామని.. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విరమించాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్ అండ్ బీలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టిందని.. కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని విమర్శించారు. బిల్లుల కోసం ఈనెల 18న చలో హైదరాబాద్ కు తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ పిలుపునిచ్చిందని మంత్రి తెలిపారు. సీఎంతో మాట్లాడి బకాయిలు చెల్లిస్తామని హామి ఇచ్చామన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విరమించాలని కోరగా.. ఈరోజు సాయంత్రం వరకు చర్చించుకుని నిర్ణయం చెబుతామని వారు చెప్పారన్నారు. పత్రికల్లో వార్తల కోసం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు తమపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బట్టకాల్చి విద వేస్తే కాలిపోతామని అనుకుంటున్నారని అన్నారు. 'మేం ఎంతకు కాంట్రాక్టులు ఇచ్చామో? చూస్తే హరీశ్ రావు తాను పొరపాటుగా మాట్లాడినట్లు ఒప్పుకుంటారు' అంటూ మంత్రి కోమిటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# చిన్న కాంట్రాక్టర్లకు ప్రభుత్వం అండ

- దశలవారీగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హావి
- 18న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు.



పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హావితో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆరఅండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి.ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## నిరాహార దీక్షను జయప్రదం చేయండి : సిఐటియు

చౌటుప్పల్ జూన్ 16 వార్తా వేదిక సూర్య

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో పురపాలిక సంఘం పని చేస్తున్న కార్మికుల సమస్యలపై మున్సిపల్ ఆఫీసు వద్ద ఈ నెల 18న గురువారం నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని మాయ కృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు భువనగిరి పట్టణంలో మున్సిపాలిటీలో అనేక సంవత్సరాలుగా కార్మికులు పనిచేస్తున్నారు అయినా ఇంతవరకు పర్మినెంట్లు కాలేదని మా ఉద్యోగాలకు భద్రత లేదని మాకు ప్రతి నెల 26 వేల జీతం ఇవ్వాలని పర్మనెంట్ చేయాలని కమిషనర్ కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పూదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, గాయపాక స్వామి యూనియన్ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా చిన్నం బాలరాజు కురుమ నియామకం

చౌటుప్పల్ జూన్ 16 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ ఉప సర్పంచ్ చిన్నం బాలరాజు కురుమ తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.
ఈ సందర్భంగా చిన్నం బాలరాజు కురుమ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ, గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం మరియు ఉప సర్పంచ్‌ల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్ , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి, రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐఐటీ లో సీటు వచ్చిన విద్యార్థులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల జూన్ 17 వార్తా వేదిక సూర్య



జగిత్యాల మండల పోరండ్ల స్కూల్ విద్యార్థులు పి. శ్రీవల్లి ,పి. గంగోత్రి పి. దీప్తి బాసర ట్రిపుల్ ఐఐటీ లో సీటు వచ్చిన సందర్భంగా జగిత్యాల్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యులు మురళీమనోహర చారి, జమున ,గ్రామ సర్పంచ్ నక్క హరీశ్ , రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## అమ్మ మాట -- అంగన్వాడీ బాటతో చిన్నారుల భవిష్యత్‌కు బాటలు

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో శేర్లింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి సెక్టార్, పద్మశాలిపురం అంగన్వాడీ కేంద్రం--1లో టీచర్ కూడికల రాజేశ్వరి ఆధ్వర్యంలో “అమ్మ మాట -- అంగన్వాడీ బాట” కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెల్కమ్ చిల్డ్రన్స్ సెల్ఫీ పాయింట్ చిన్నారులు, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ రాజేశ్వరి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల శారీరక, మానసిక, విద్యా వికాసానికి పునాది వంటివని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యమ్మ మంగాదేవి, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# 12 ఏళ్ల మోడీ పాలన దేశ ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చింది

### - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జాంగీర్

చౌటుప్పల్, జూన్ 16: వార్తా వేదిక సూర్య

కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జాంగీర్ విమర్శించారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కాకపోగా, నిరుద్యోగం మరింత పెరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని పేర్కొన్నారు. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరిస్తోందని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధానాలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు.



ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు ఎండి పాషా రాగీరు కిష్టయ్య పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ముత్యాలు మండల



కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య ఆదిమూలం నందీశ్వర్ పొట్ట శ్రీనివాస్ అంతటి అశోక్ జక్కిడి దేవేందర్ రెడ్డి చెరుకు లక్ష్మమ్మ కొంతం సుశీల బొడ్డు అంజిరెడ్డి తూర్పునూరు మల్లేశం మోగదాల రాములు చప్పిడి శ్రీనివాస్ రెడ్డి చికూరి ఈదయ్య బొమ్మకంటి కృష్ణ యాట బాలరాజు కొంతం శ్రీనివాస్ రెడ్డి గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేరిక అలివేలు ఎండి రేష్మ ఎండి ఆసియా నేరేడు మహేష్ త్రిగుళ్ల శ్రీను నిలుగొండ నరేష్ చీమకొండ శ్రీరాములు యాట ముత్యాలు జంగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాల సన్నద్ధత, బోనాల ఏర్పాట్లపై రాజేంద్రనగర్ జోన్‌లో జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పలు విభాగాల అధికారులతో కలిసి జంగంమెట్ సర్కిల్-24 పరిధిలోని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మొదట నల్లవాగు శ్మశానవాటిక సమీపంలో కొనసాగుతున్న నాలా పూడికతీత పనులను తనిఖీ చేసిన జోనల్ కమిషనర్, వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ మరియు ప్రాజెక్ట్స్ విభాగ అధికారులకు ఆదేశించారు. రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని కందికల్ గేట్ ఆర్ఓబీ, చత్రినాక చౌరస్తా, లాల్ దర్వాజా రోడ్ ప్రాంతాల్లో కొనసాగే ప్రధాన ఊరేగింపు మార్గాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య, తాగునీరు, వీధి దీపాలు, రహదారి మరమ్మతులు వంటి మౌలిక వసతులను ముందస్తుగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం రాజన్న బావిని సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. బావి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, భద్రతా చర్యలు మరియు అవసరమైన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ ముందస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో నాలాలు, డ్రైనేజీలు, మ్యాన్‌హోల్స్ పూడికతీత పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రాజన్న బావి, లక్ష్మీనగర్, ఛత్రినాక, ఉ



ప్పుగూడ ప్రాంతాల్లో ముంపు నివారణ కోసం స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరిం చారు. భారీ వర్షాల సమయంలో తక్షణ స్పందన కోసం ప్రత్యేక బృందాలను సిద్ధం చేస్తున్నామని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అలాగే బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రధాన ఆలయాలు, ఊరేగింపు మార్గాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జంగంమెట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పాపయ్య, ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈఈలు, డీఈలు, శానిటేషన్ డీఈలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ మాట -- అంగన్‌వాడి బాట: ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బంగారు బాట : సీడీపీఓ కవిత



రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మైలార్ దేవ్‌పల్లి సెక్టార్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్--2 అంగన్‌వాడి కేంద్రంలో అమ్మ మాట -- అంగన్‌వాడి బాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కొత్తగా అంగన్‌వాడిలో చేరిన చిన్నారులకు పూర్వాభ్యాస కార్యక్రమాలు నిర్వహించి, యూనిఫార్ములను పంపిణీ చేశారు. సీడీపీఓ అనిత మాట్లాడుతూ, మంగళవారం అంగన్‌వాడిలో అడుగుపెట్టే చిన్నారి రేపటి భారత భవిష్యత్తు. పిల్లల జీవితంలో తొలి ఐదేళ్లు అత్యంత కీలకమైనవి. ఈ దశలో సరైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక విద్య అందితే వారు ఉన్నత లక్ష్యాలను చేరుకోగలరు. ప్రతి తల్లి తన బిడ్డను అంగన్‌వాడిలో చేర్పించి బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలి అని అన్నారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాలు కేవలం పోషకాహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, పిల్లల వ్యక్తిత్వ వికాసానికి, అభ్యాస నైపుణ్యాల పెంపుదలకు తొలి విద్యాల యాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కోమల్, అంగన్‌వాడి టీచర్ అనిత, సంతోష్, రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ అనిత టీచర్ సంగీత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## మణికొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై బీఆర్‌ఎస్ ఆగ్రహం

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో ప్రభుత్వ ప్రోటోకాల్ హోదా కలిగిన ప్రజాప్రతినిధులను మాత్రమే ముఖ్య అతిథులుగా లేదా ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆహ్వానించడం ఆనవాయితీగా కొనసాగుతోందని, అయితే ఇటీవల మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎలాంటి అర్హతలు లేని వ్యక్తులకు ప్రాధాన్యత కల్పించడం ప్రోటోకాల్ నిబంధనలకు విరుద్ధమని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిర్వహించే కార్యక్రమాలు ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్‌కు అనుగుణంగా జరగాలని పేర్కొన్నారు. కానీ ఇటీవల జరిగిన కార్యక్రమంలో ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించి కొందరు వ్యక్తులను వేదికపైకి ఆహ్వానించడం విచారకరమని, దీనిని స్థానిక బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా



ఖండిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన వ్యవహారం కొనసాగితే సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, అవసరమైతే విద్యాశాఖకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అటువంటి పరిస్థితులకు పాఠశాల యాజమాన్యం, సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.
ఇకపై మణికొండ జెడ్పీహెచ్ఎస్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు, ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రకటన చేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, జై రాం, షేక్ ఆరిఫ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, బిందు, శ్రీకర్ తదితరులు ఉన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ సేవల ప్రాధాన్యత వివరించిన లక్ష్మి టీచర్

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

శేర్లింగంపల్లి ప్రాజెక్టు పరిధిలోని మైలార్ దేవ్ పల్లి సెక్టార్, బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రం--1లో అంగన్వాడీ టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ మాట -- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి, వారికి యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ లక్ష్మి మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందుతున్నాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు మరియు ఐదేళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు చిన్నారుల విద్యాభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు.




## గోల్కొండ శ్రీనివాస్ స్ఫూర్తితో విద్యార్థులకు అండగా గోల్కొండ శేఖర్

### - ప్రేమావతిపేట్ ప్రభుత్వ పాఠశాలలో అక్షరాభ్యాస వేడుక -- విద్యాసామగ్రి పంపిణీ

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునం దిస్తూ ప్రేమావతిపేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దివంగత గోల్కొండ శ్రీనివాస్ జ్ఞాపకార్థం వారి కుమారుడు గోల్కొండ శేఖర్ కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్స్, బలపాలు పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంత చిన్నారులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం గొప్ప సామాజిక బాధ్యత అని గోల్కొండ శేఖర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు మునీరా బేగం, ఉపాధ్యాయులు డి. సరితా, రేణుకాదేవితో పాటు గోల్కొండ రాజు కుమార్, పోయిల జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, ఉపేందర్, చంద్రశేఖర్, సుమన్, సన్నీ, గౌతమ్, సుమిత్ర, సునంద, అపర్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసంతో విద్యారంభం

### - నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా కార్యక్రమం

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు విద్యారంభం చేయించారు.
ముందుగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బి. ప్రమీల మాట్లాడుతూ, చిన్నారుల జీవితంలో అక్షరాభ్యాసం ఒక కీలక ఘట్టమని, విద్య ద్వారానే వారి భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, లక్ష్మి, యాదమ్మ, మహేశ్వర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఆశీర్వాదాలు అందించారు. అక్షరాభ్యాస కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## కిస్మత్‌పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం

### - చిన్నారుల విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యా ప్రస్థానానికి శుభారంభం చేశారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసి విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నిరుడు శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ, విద్య సమాజ అభివృద్ధికి పునాది. ప్రతి చిన్నారి విద్యావంతుడిగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వామి కావాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పవన్ సాయి, ఈగ లక్ష్మణ్, కిరణ్, అరుణ్, హరీష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 17, 2026
సంపుటి : 2 సంచిక : 28
Follow:

# 19 వేల పోలీస్ నోటిఫికేషన్ సాధనకు నిరుద్యోగుల ర్యాలీ

**- నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేస్తుంది**

దిల్‌సుఖ్‌నగర్‌లో, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ 19 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం భారీ ర్యాలీ సాయంత్రం 4:00 గంటలకు దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగింది తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిరుద్యోగ యువత, విద్యార్థులు, ఉద్యోగార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గళాన్ని వినిపించారు. భారీ ర్యాలీగా వచ్చిన నిరుద్యోగులు రోడ్డుపై బైటయించారు, పోలీసులు వారిని అడ్డుకొనే ప్రయత్నంలో నిరుద్యోగులకు పోలీసుకు తీవ్ర వాగ్వాదాలు నడిచాయి, పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలిరావడంతో పోలీసులు పలువురు నిరుద్యోగుల నాయకులను అరెస్టు చేసి అక్కడినుండి



తరలించారు, అరెస్టు అయిన వారిలో నిరుద్యోగ నాయకులు ఇంద్ర, కుమార్ తదితరులు ఉన్నారు.

ప్రధాన డిమాండ్లు:

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 19 వేల పోలీస్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి.

కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాలు వయోపరిమితి కల్పించాలి.

నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

పోలీస్ నియామకాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి.

జీ.ఓ. 46 రద్దు చేయాలి

నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, శాంతియుతంగా ర్యాలీలను పోలీసులను మోహరించి కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేస్తుందని, నోటిఫికెషన్స్ విడుదల చేయకుంటే ప్రభుత్వంపై భారీ ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.






## ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షర అభ్యాస కార్యక్రమం

సికింద్రాబాద్, జూన్ 16(వార్త వేదిక సూర్య)

మంగళవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపిపిఎస్ ఆర్కెపురం ప్రభుత్వ పాఠశాల లోని హెడ్ మాస్టర్ బి.కల్పన ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్జిటి సయ్యద్ రూహి మాట్లాడుతూ..."మొదటి అక్షరం నేర్చుకునే ఈ శుభఘడియ, నీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పేర్కొన్నారు". అదేవిధంగా "ఒక అక్షరం జీవితాన్ని మార్చేస్తుంది. ఆ అక్షర జ్ఞానంతో నీ జీవితం వెలిగిపోవాలని అన్నారు." ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్జీటి ప్రధాన ఉపాధ్యాయులు టి.వర్షా తదితరులున్నారు.

## నాలా బజార్, మోండా మార్కెట్ లో తుఫాను నీటి పారుదల పైపుల పనుల తనిఖీ

సికింద్రాబాద్, జూన్ 16(వార్త వేదిక సూర్య)



నగరంలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న తుఫాను నీటి పారుదల (స్టార్మ్ వాటర్ డ్రైనేజ్) పైపుల నిర్మాణ పనులను ఈరోజు మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, జీహెచ్ఎంసీ ఫీల్డ్ ఆఫీసర్ మరియు కాంట్రాకర్ తో కలిసి పరిశీలించారు. నాలా బజార్ మరియు మోండా మార్కెట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, పనుల నాణ్యత, పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ...వర్షపు నీరు వేగంగా వెళ్లేలా పైపుల ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, కిషోర్, సత్యం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదాని: మంద జగన్

సికింద్రాబాద్, జూన్ 16(వార్త వేదిక సూర్య)



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అన్నారు. మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ మహిళలు అల్లం భాగ్యలక్ష్మి, సుమలత, మానస, రేణుక, మంజు, గీత, సుమతి, సులోచన, అనసూయ తదితరులున్నారు.

# ప్రజాపాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

**నేటి బాలలే రేపటి కార్మికులుగా మారుతున్నారు!**

**- కాటేదాన్ హైస్కూల్‌లో సీట్ల కొరతపై బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ తీవ్ర ఆవేదన**

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

నేటి బాలలే రేపటి పౌరులు అనేది ఒకప్పటి మాట.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నేటి బాలలే రేపటి కార్మికులుగా మారుతున్నారు అని కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని ఆయన విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్ డివిజన్ హైస్కూల్‌లో సీట్ల కొరతపై వెంకటేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైమరీ స్కూళ్లలో నర్సరీ నుండి 5వ తరగతి వరకు చదివిన పేద విద్యార్థులకు, 6వ తరగతిలో చేరడానికి హైస్కూళ్లలో సీట్లు దొరకడం లేదని మండిపడ్డారు. స్కూల్ యాజమాన్యాలు ఖాళీలు లేవని చెబుతుండటంతో.. బడిబాట పట్టాల్సిన విద్యార్థులు, చివరకు ఫ్యాక్టరీలలో బాల కార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని కటిక పేద ప్రజలు ఉన్న కాటేదాన్ డివిజన్‌లో.. ప్రభుత్వ స్కూళ్లలో సీట్లు లేకపోవడం అత్యంత బాధాకరం. ప్రైవేటు విద్యాసంస్థల్లో వేల రూపాయలు పెట్టి చదివించే స్తోమత లేక, తమ పిల్లల భవిష్యత్తు ఏమైపోతుందో అని తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణనాతీతం. ఈ ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తోందా?" అని వెంకటేష్ ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని



ఆయన ఎద్దేవా చేశారు. ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్న 'ప్రజా పాలన' అని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 'బడిబాట', 'మన ఊరు – మన బడి' వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కనీస బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

ఈ చేతకాని ప్రభుత్వం రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇస్తుందో అని ఆయన చింతించారు. పిల్లలు కార్మిక కూలీలుగా మారి వారి జీవితాలు పాడుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి, కాటేదాన్ హైస్కూల్‌లో మరిన్ని అదనపు గదులు కేటాయించి, విద్యార్థులందరికీ సీట్లు దొరికేలా చర్యలు తీసుకోవాలని ఎస్. వెంకటేష్ డిమాండ్ చేశారు.

# ప్రగతి కాలనీ, టాటా నగర్ సమస్యలపై బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన



రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రగతి కాలనీ, టాటా నగర్ ప్రాంతాల్లో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి బస్తీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, పైప్‌లైన్ మరమ్మతులు, పెండింగ్‌లో ఉన్న నూతన సీసీ రోడ్ల నిర్మాణం, ప్యాచ్‌వర్క్ పనులు, త్రీఫేజ్ విద్యుత్ లైన్ సమస్యలు తదితర అంశాలపై స్థానికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. బస్తీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, డ్రైనేజీ పనులు, దెబ్బతిన్న పైప్‌లైన్ల మరమ్మతులు, మ్యాన్‌హోల్ కవర్ల మార్పిడి, సీసీ రోడ్ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

అలాగే స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతు గౌడ్, దయానంద్, సాయిలు, నరేష్, శారద, విశ్వనాథ్, ఏ. రమేష్, కాళిదాస్, నికిత, సతీష్, కొండప్ప, అర్జున్, రమేష్ యాదవ్, మల్లికార్జున్, శివరాజ్, వీరశెట్టి రాజ్‌కుమార్, కిరణ్, ప్రశాంత్, కేశవ్ తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తాగు నీరును సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది




**మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్**

కుత్బుల్లాపూర్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):

తాగునీటిని సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్టలో తాగినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జలమండలి కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగన్ హాజరై ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జగద్గిరిగుట్ట ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య ఎలా ఉంటుందో తెలియకుండా నీటి సరఫరాను చేశామని అన్నారు. బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆడపడుచులకు ఇచ్చిన మాట ప్రకారం గోదావరి కృష్ణ నీటితో ఆడపడుచుల కాళ్లు కడుగుతాము అని చెప్పిన మాటలను నిలబెట్టుకున్నారన్నారు. ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వాయర్లు నిర్మించి తాగునీటి సమస్య లేకుండా ప్రతిరోజు నీటి సరఫరాను చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన జగద్గిరిగుట్ట ప్రాంతంలో నీటి సమస్య ఏర్పడిందని వాపోయారు. ఇక్కడ నీటి నిల్వ కోసం రిజర్వాయర్ ఉన్నప్పటికీ వాటర్ సప్లై చేయలేక ప్రభుత్వం తన అసమర్థతను చాటుకుంటుందని విమర్శించారు. గత కొన్ని రోజులుగా తాము జలమండలి కార్యాలయంలో ముందు నిరసన ప్రదర్శనలు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కరించకపోవడం పట్ల అధికారుల చిత్తశుద్ధి కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించి తాగునీటిని సరఫరా చేయనీయెడల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ్, వేణు యాదవ్, పాపయ్య గౌడ్, దాసు, విట్టల్, ముదిరాజ్, నరసయ్య, వెంకటేష్, తోక యాదగిరి, సతీష్, మహేందర్, ఖలీల్, త్రివేణి, మధు, మనోజ్, అంజయ్య, ప్రభాకర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలిపురం అంగన్వాడీ-2లో 'అమ్మ మాట

**- అంగన్వాడీ బాట', అక్షర బ్యాసం కార్యక్రమం**

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శేర్లింగంపల్లి ప్రాజెక్ట్, మైలార్ దేవ్‌పల్లి సెక్టార్‌లోని పద్మశాలిపురం అంగన్వాడీ–2 కేంద్రంలో మంగళవారం "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ టి. వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్వాడీలు తొలి మెట్టుగా నిలుస్తాయని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యమ్మ జ్యోతి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు

## బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట - అంగన్వాడీ బాట

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో శేర్లింగంపల్లి ప్రాజెక్ట్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి సెక్టార్, బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రం--3లో టీచర్ సి.హెచ్. మాధవి ఆధ్వర్యంలో "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహింఎచారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్లు చేపట్టి, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ కోమలి హాజరై చిన్నారులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. అదేవిధంగా సీడీపీఓ కవిత చేతుల మీదుగా చిన్నారులకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి తల్లి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అయ్యమ్మ పి. ఇంద్ర, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రాథమిక విద్యాభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమం : టీచర్ సుజాత

రాజేంద్రనగర్, జూన్ 16 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శేర్లింగంపల్లి ప్రాజెక్ట్, మైలార్ దేవ్ పల్లి సెక్టార్, లక్ష్మి గూడ అంగన్వాడీ కేంద్రం--1లో మంగళవారం "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన చిన్నారులకు అడ్మిషన్లు కల్పించి, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల విద్యాభ్యాసానికి తొలి అడుగుగా ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. అంగన్వాడీ టీచర్ కె. సుజాత మాట్లాడుతూ, చిన్నారుల ప్రాథమిక విద్యాభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామయ్య, అయ్యమ్మ, అలివేలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు అనేది చాలా అమూల్యమైనది: మురారి స్మితా కోటేష్ గౌడ్

సికింద్రాబాద్, జూన్ 16(వార్త వేదిక సూర్య)

ఓటు అనేది చాలా అమూల్యమైనదాని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ అన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం తార్నాక డివిజన్ మెహతాబ్ ఆర్కేడ్, మెయిన్ రోడ్ పలు ప్రాంతాల్లో పర్యటించి గడప గడపకు తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 17, 2026
సంపుటి : 2 సంచిక : 28
Follow:



## హనుమాన్ చాలీసా పారాయణం లో అంతర్జాతీయ బహుమతి పొందిన బత్తుల పరమేశ

దేవరకొండ జూన్ 16 ( వార్త వేదిక సూర్య):-
ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం లో అఖండ సుందర హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ హనుమాన్ చాలీసా పారాయణం 14 గంటల పాటు సుదీర్ఘ గానాన్ని నిర్వహించారు. దీనికిగాను కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన భత్తుల పరమేశ గురుస్వామి సహకార గానం అందించారు. బత్తుల పరమేశ గత 23 సంవత్సరాలుగా ఆంజనేయ స్వామి మాలాధారణ ధరిస్తూ ఎంతోమందికి మాలవేస్తూ సత్ ప్రవర్తనకు,హిందూ ధర్మ ప్రచారానికి తన వంతుగ నిర్విరామ కృషి చేశారు.తానే సొంతంగా భక్తి పాటలు రాసుకొని పాడుతుంటారు. ఆయన పాడిన కొన్ని పాటలు భక్తులను పరవశింపజేశాయి. తాజాగా ఆదివారం ఖమ్మంలో నిర్వహించిన 14 గంటల సుధీర్ఘ హనుమాన్ చాలీసా కార్యక్రమానికి సహకార గానం అందించారు. దీంతో ఆక్సిజన్ బుక్ ఆఫ్ నేషనల్ రికార్డ్స్ సంస్థ వారు అంతర్జాతీయ సర్టిఫికెట్ను అందజేశారు. ఈ అవార్డును గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత సాయి గురు స్వామి, కన్య కంజర శ్రీను గురు స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పరమేశను పలువురు సన్మానించి అభినందించారు. తన 23 ఏళ్ల శ్రమకు గుర్తింపు దక్కినందుకు సంతోషంగా ఉందని పరమేశ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భక్తుల పరమేశ స్వగ్రామం మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామం

## భూత్పూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

మహబూబ్ నగర్ , జూన్ 16 (వార్తా వేదిక సూర్య):-





మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి--44 పై భూత్పూర్ ఫ్లైఓవర్ సమీపంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందడం జరిగినది.
అమిస్తాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై కర్నూల్ నుండి మహబూ వరకు వైపు ప్రయాణిస్తు ఫ్లైఓవర్ దగ్గర రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక వైపు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మరో యువకుడు చికిత్స పొందుతూ అనంతరం మృతి చెందాడు.
ఈ ప్రమాద ఘటనకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూత్పూర్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు, సంఘటన అనంతరం చేపట్టిన చర్యలు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
అలాగే జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులు రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని, అధిక వేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా జిల్లా పోలీస్ శాఖ



### అనారోగ్యంతో మృతి చెందిన ఏఎస్ఐ కుటుంబానికి “చేయూత” ఆర్థిక సహాయం అందజేత..
### పోలీస్ కుటుంబాల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, జూన్ 16 (వార్తా వేదిక సూర్య )
నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కుటుంబానికి పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ , మృతుడి సతీమణి కళావతి కి “చేయూత” పథకం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్క సిబ్బంది కుటుంబం కూడా పోలీస్ కుటుంబమేనని, విధి నిర్వహణలో ఉన్నప్పుడు లేదా అనారోగ్య కారణాలతో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవడం శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయాలు, పెన్షన్, ఇతర సంక్షేమాలు త్వరితగతిన అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని,
వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో ఆయన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి భవిష్యత్తుకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ యాజమాన్యాల చేతిలో పూర్తిగా వ్యాపార కేంద్రంగా విద్యా వ్యవస్థ



### ఆర్టీఐఎస్ఎస్ ( ఆర్ టి ఐ ఎస్ ఎస్ ) సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్

దేవరకొండ జూన్ 16 (వార్తా వేదిక సూర్య ):-
భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం ప్రతి బిడ్డకు ఉచిత, నిర్బంధ విద్య ప్రాథమిక హక్కని గుర్తుచేసిన ఆయన, ఆర్ టి ఈ చట్టం-2009లోని సెక్షన్ 12(1)(సి ) ను ఉల్లంఘిస్తూ నిరుపేదలకు కేటాయించాల్సిన 25% సీట్లను యాజమాన్యాలు అక్రమంగా విక్రయిస్తుండగా, విద్యాశాఖ అధికారులు ( డి ఈ ఓ / ఎం ఈ ఓ ) మౌనంగా ఉండటం తీవ్ర దురాచారమని మండిపడ్డారు. అలాగే సమగ్ర శిక్షా అభియాన్ ( ఎస్ ఎస్ ఏ ) కింద వచ్చే కేంద్ర విద్యా నిధుల దారిమళ్లింపు, పేద విద్యార్థుల ఫీజుల రీయింబర్స్మెంట్ వివరాలపై ప్రభుత్వం అపారదర్శకంగా వ్యవహరిస్తోందని, దీనిపై వెంటనే స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేసి శ్వేతపత్రం (వైట్ పేపర్ ) విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా, ప్రైవేట్ స్కూళ్లు డి ఎఫ్ ఆర్ సి నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇష్టానుసారం ఫీజులు పెంచడమే కాకుండా, సెక్షన్ 13కు విరుద్ధంగా స్కూల్ ఆవరణలోనే పుస్తకాలు, యూనిఫామ్లను దోపిడీ ధరలకు విక్రయిస్తున్నారు. ఇంకా, ఒకే గుర్తింపు పత్రం ( ఆర్ ఓ ) నంబర్తో వందలాది నకిలీ ఫ్రాంచైజీ బ్రాంచీలు నడుపుతూ పెను మోసం చేస్తున్నారు. అదేవిధంగా
అత్యంత కీలకంగా, రాష్ట్రంలో 70% ప్రైవేట్ స్కూళ్లు అగ్నిమాపక (ఫైర్ నోచుకోని ), మున్సిపల్, భవన, విద్యాశాఖ ఆమోదాల వంటి ప్రాథమిక అనుమతులు లేకుండా నడుస్తుండగా, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోంది. ఆవరణలో, వెలుపల నిర్వహిస్తున్న హాస్టళ్లు కూడా సాంఘిక సంక్షేమ శాఖ, విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా కొనసాగుతున్నాయి. వాహనాల రవాణాలో ‘పింక్ బుక్’ నియమాలు, సిబ్బంది నియామకంలో టి ఈ టి (సెక్షన్ 23) అర్హతలు కూడా పాటించడం లేదని ఆయన ఆరోపించారు. మరియు విద్యార్థుల భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తి విప్లవం నిలదీసినా, సరైన చర్యలు తీసుకోకపోతే ఆర్ టి ఐ ఎస్ ఎస్ సొసైటీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, సామాజిక సంఘాలను ఏకం చేసి ధర్నాలు, నిరసనలు, ఉద్యమాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ, “ఇవి కేవలం ఆరోపణలు కావు, పిల్లల ప్రాణాలు, భవిష్యత్తుతో ముడిపడిన విషయాలు. అనుమతులు లేని స్కూళ్లు, హాస్టళ్లు, నకిలీ బ్రాంచీలు, అక్రమ ఫీజులపై విద్యాశాఖ తక్షణ క్రాక్డౌన్ చేయాలి. ప్రతి స్కూల్ ముందు ప్రభుత్వ ఆమోదిత ఫీజు బోర్డు తప్పనిసరి చేయాలి, ప్రైవేట్ పుస్తకాల అక్రమ విక్రయాలను అరికట్టాలి. మేము ఇవన్నీ డిమాండ్ చేస్తున్నాము. ఈ డిమాండ్లు పట్టించుకోకపోతే మండల, జిల్లా విద్యాశాఖ, రాష్ట్రంలో ఉన్న విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తాం” అని హెచ్చరించారు. అలాగే అన్ని అక్రమాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యా నిధుల పారదర్శకతపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు






## గిరిజన సంఘాల ఏసీబీ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో మోహన్ పవర్ ను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

దేవరకొండ జూన్ 16 ( వార్త వేదిక సూర్య ):-
ఈరోజు గిరిజన సంఘాలు ఏసీబీ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పవర్ ను మల్లేపల్లి పోలీసులు ఈరోజు తెల్లవారుజామున సుమారు 6 గంటలకు ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా మోహన్ పవర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడి అధికారులను లక్ష్యంగా చేసుకుని ఏసీబీ దాడులు నిర్వహించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. గిరిజన అధికారులపై జరుగుతున్న దాడులను గిరిజన సమాజం తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు.
ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలిపే హక్కును హరించే విధంగా ముందస్తు అరెస్టులు చేయడం సరైన చర్య కాదని ఆయన విమర్శించారు. గిరిజనులపై వివక్షత చూపే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## జిల్లా కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన -జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్.

### కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు.

నాగర్ కర్నూల్, జూన్ 16 (వార్త వేదిక సూర్య):-



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మన గ్రోమోర్, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్ లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ మాట్లాడుతూ ప్రవేట్ ఫర్టిలైజర్ షాప్ లలో కల్తీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరైనా కల్తీ విత్తనాలు అమ్మినట్టు తెలిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ గాని దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలని, ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ లైసెన్సులు లేకుండా షాపుల నిర్వహణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే యూరియా ఆన్లైన్ పంపిణీలలో పారదర్శకత పాటించాలని వీలైనాన్ని యూరియా నిల్వలు ఉండేటట్లు చూసుకోవాలని పంపిన విధానంలో భద్రత సమస్యలు ఉంటే పోలీసుల సహకారం తీసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, గ్రోమోర్ వారికి సూచించారు.

# చందంపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం





నకిరేకల్ జూన్ 16(వార్తా వేదిక సూర్య):
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రీ ప్రైమరీ, ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించనైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య భూపతి అనిత వెల్మకంటి శ్రీహరి ఎస్ అమరలింగా చారి సిహెచ్ వరలక్ష్మి ఎన్ రమణశ్రీ విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ప్రాథమిక ఉన్నత పాఠశాల చందంపల్లిలో ఎల్కేజీ నుంచి ఏడవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం లో బోధన నిర్వహించడంతోపాటు., మండల స్థాయిలో ప్రాథమిక భాషా గణిత సామర్థ్యాల అమలు చేస్తున్న పాఠశాలగా ఎంపిక కావడం జరిగిందని తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఓటరు నమోదు ప్రక్రియలో బి ఎల్ ఏల పాత్ర అత్యంత కీలకం

**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

దేవరకొండ జూన్ 16 ,(వార్త వేదిక సూర్య):- దేవరకొండ, నెల 25వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సార్ ) ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏ లు) కీలక బాధ్యతను నిర్వహించాల్సి ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు ( బి ఎల్ ఏ లు) ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటర్ల హక్కులను పరిరక్షించడంలో బి ఎల్ ఏ ల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. దేశవ్యాప్తంగా అమలు చేయనున్న సార్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయడం ద్వారా దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు, యువత మరియు మహిళల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు

ఈ సందర్భంగా బి ఎల్ ఏ లకు సార్ ప్రక్రియ విధివిధానాలు, ఓటర్ల నమోదు పద్ధతులు, ఎదురయ్యే సవాళ్లు, వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి బి ఎల్ ఏ తన బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని, ఏవైనా లోపాలు లేదా సమస్యలు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఓటర్ల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల సహకారంతో ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ మండలాల బి ఎల్ ఏ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు








# గాయపడిన గీతా కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

**- కల్లు గీత కార్మిక సంఘం**

వలిగొండ, జూన్ 16 (వార్తా వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గ్రామం రెడ్ల రేపాక మధిర ఏడుముట్ల బావి చెందిన గీత కార్మికుడు మాద శ్రీరాములు తండ్రి ముత్యాలు వయసు 58 ఈనెల 15న సాయంత్రం 6:30కు రోజువారి వృత్తి లో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగే క్రమంలో కాలుజారి కింద పడటంతో ఇతని యొక్క కుడి చెయ్యి కుడికాలు విరిగాయి. అదే విధంగా తలకు బలమైన గాయాలు అయ్యాయి. ఇతని వెంటనే భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని సుప్రజ హాస్పిటల్ కు తీసుకెళ్లారు ఇతనికి ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గాజుల ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి పలుసం స్వామి మండల కమిటీ సభ్యులు జువ్వగాని శ్రీకాంత్ గ్రామ గౌడ సంఘ అధ్యక్షులు నల్ల మాస నరసింహ ,మార్క సత్యనారాయణ, జువ్వ గాని నరసింహ తదితరులు కోరారు.



# వ్యవసాయ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

రామన్నపేట (వార్తా వేదిక సూర్య ) జూన్ 16 : రామన్నపేట ఈనెల 21,22,23 తేదీల్లో మహబూబ్ నగర్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెల్లల పెంటయ్య పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ రెండు రెక్కలే ఆస్తిగా, చెమట చుక్కలే పెట్టుబడిగా కుటుంబం మొత్తం గొడ్డు డ్డు చాకిరి చేసి సమాజానికి తిండి పెడుతున్న శ్రామిక వర్గం వ్యవసాయ కూలీలు. రోజురోజుకు పాలకవర్గాల అవలంబిస్తున్న విధానాలకు పేదలు ఉన్నత వర్గాలుగా అంతరాలు రూపుదిద్దుకొని వ్యవసాయ కార్మికులు సమిధలుగా మారుతున్నారు. ఆకలి నిరుద్యోగం అసమానతలు పెరుగుతున్నవి. రోజురోజుకు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నవి పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టం వీబిజి రామ్ జీ గా రూపాంతరం చెంది పేదలకు ఉపాధిని మరింత దూరం చేస్తున్నది. పేదలకు విద్య వైద్యం అందని ద్రాక్షలామారి వ్యవసాయ కార్మికుల ఆర్థిక స్థితిగతులు దుర్భరంగా మారుతున్నవి ఈ నేపథ్యంలో వ్యవసా య కార్మికులు ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలు నిర్మించేందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను నిర్వహిం చడం జరుగుతుంది . ఈ మాసభలకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద, మండల నాయకులు ఆవనగంటి నగేష్, శానగొ ండ వెంకటేశ్వర్లు,ఎర్ర రవీందర్, ఆవంగంటి రవీందర్, వల్లమల్ల నర్సింహా, గోగు లింగస్వామి, చెన్ను స్వామి, శానగొండ రాము, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్ ఫామ్ పై రైతులకు అవగాహన

మోత్కూరు, జూన్ 16 ( వార్త వేదిక సూర్య): మండలంలోని రాగిబావి గ్రామంలో రైతులకు మంగళవారం ఆయిల్ ఫామ్ గెలల కోత ఉత్సవం,శిక్షణ కార్యక్రమాన్ని ఫీల్డ్ ఆఫీసర్ మమత ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి ప్రవీణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కోత పద్ధతులు, ఎఫ్, ఎఫ్, బి. నాణ్యత ప్రమాణాలు,తోట నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.



# 18,19 తేదీలలో జరిగే దీక్షలను విజయవంతం చేయాలి

మోత్కూరు, జూన్ 16 (వార్త వేదిక సూర్య): మున్సిపల్ కార్మికులకు వేతనాలను పెంచాలని, ఏళ్ల తరబడి పనిచేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు, ఈ.ఎస్ .ఐ. పి.ఎఫ్. వర్తింప చేయాలంటే డిమాండ్ చేస్తూ ఈనెల 18, 19 తేదీలలో మున్సిపల్ కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మెంటఎల్లయ్య తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి పోరాటాల కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. 22న కలెక్టరేట్ ముట్టడి, 29 ,30 రాష్ట్ర ముఖ్యమంత్రి, అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే ఎమ్మెల్యే మంత్రుల క్యాంపు కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు.కార్మిక సమస్యలపై చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షురాలు డి లింగమ్మ, అండాలు, జి లక్ష్మి, ఎల్లమ్మ, కె అవినాష్, కే స్వామి , బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ఇంటింటా ప్రచారం




మోత్కూరు, జూన్ 16 ( వార్త వేదిక సూర్య): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని ముశిపట్ల, రాగిబావి గ్రామాలల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని మంగళవారం ఇంటింటా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధమని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక భువనగిరి కమిటీ సభ్యులు దేవేందర్, శంకర్, లక్ష్మీ నారాయణ, లింగస్వామి భాస్కర్,రాజేశ్వరి, జయమ్మ, లత ,యశ్వంత్, పార్థివ్ తేజ్, సాయి రాజు లు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులను ఆర్మీ సైనికులుగా మార్చిన ఎస్ వై ఎం ఎస్

**- వాట్సాప్ ద్వారా ఉచిత శిక్షణతో**

**62 మంది అగ్నివీర్‌గా ఎంపిక**

యాదాద్రి భువనగిరి /జిల్లా వార్తా వేదిక సూర్య:- నిరుపేద కుటుంబాల నుండి ఆర్మీలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు.. కేవలం వాట్సాప్ మాధ్యమం ద్వారా ఉచితంగా శిక్షణ అందిస్తూ 62 మందికి పైగా అగ్నివీర్‌గా (ఆర్మీ) ఎంపికయ్యేలా సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఎస్ వై ఏం ఎస్ అద్భుత విజయం సాధించింది. ఈ మేరకు ఎస్ వై ఏం ఎస్ ఫౌండర్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ బండారి ప్రసాద్ ముదిరాజ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.వేల రూపాయల ఫీజులు వసూలు చేసి, ఎన్నో ప్రలోభాలకు గురిచేసే ప్రైవేటు అకాడమీలకు ధీటుగా.. ఎస్ వై ఏం ఎస్ కేవలం వాట్సాప్ గ్రూపుల ద్వారా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అభ్యర్థులకు ఉచితంగా పీడీఎఫ్ మెటీరియల్స్, మునుపటి ప్రశ్నపత్రాలను అందించింది. అలాగే ఆన్‌లైన్ ద్వారా వ్యాయామ శిక్షణ, మోటివేషనల్ క్లాసులు నిర్వహించింది. దీని ఫలితంగానే మే 2026లో వెలువడిన ఆర్మీ ఫలితాల్లో ఏకంగా 62 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని బండారి ప్రసాద్ ముదిరాజ్ హర్షం వ్యక్తం చేశారు.ఆర్మీ సైనికులుగా ఎంపికైన అభ్యర్థులను మంగళవారం ఆలేరులో ప్రత్యేక అభినందన సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు. అసాధ్యమైన పనిని వాట్సాప్ మాధ్యమం ద్వారా సుసాధ్యం చేసి నిరుపేదలను దేశ రక్షకులుగా మారుస్తున్న ఎస్ వై ఏం ఎస్ సేవలను గుర్తించి.. రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, ఉచిత ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ఫౌండర్ ఉ చైర్మన్ డాక్టర్ అరిగే లోకేష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజారెడ్డి, మహేష్, రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు మహేష్, జ్యోతి, పల్లవి, ఎంపికైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.










# అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి

యాదగిరిగుట్ట జూన్ 16 (వార్త వేదిక సూర్య) : అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంగన్వాడీలకు, హెల్పర్స్ కు ప్రతినెల 1వ తారీకు న జీతాలను ఇవ్వాలని, రాష్ట్రంలో 15000 పోస్టులను భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18000 వేతనం పెంచాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, 24 రోజుల సమ్మె వేతనాలు, మినీ టీచర్స్ 11 నెలల ఏరియర్స్, 2021 జులై, అక్టోబర్, నవంబర్ మూడు నెలల పిఆర్సిని, ఏరియల్స్ ను వెంటనే చెల్లించాలని, 2017 నుండి టీఏలు, డిఏలు, ఇంక్రిమెంట్, ఇంచార్జ్ అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లిం చాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ గ్రాండ్ డ్యూటీ ఆన్ చేయాలని, జీవో నెంబర్ 14 ను సవరించి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, 24 రోజుల సమ్మె ఒప్పందం ప్రకారం ఈ మధ్యకాలంలో చనిపోయిన అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం, డబ్బులు చెల్లించాలని, సీనియార్టీ ప్రకారం ఇంక్రిమెంట్ నిర్ణయించాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నింటిని అమలు చేయాలని, అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు, మౌలిక వసతులు కల్పించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సీసా శ్రీనివాస్, ఎన్ అనురాధ, ఏ సుజాత, జి సునీత, వి రమాదేవి, కే కళ్యాణి, లక్ష్మి, సత్తమ్మ, మంజుల, శోభ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
బుధవారం
జూన్ 17, 2026
సంపుటి : 2, సంచిక : 28
Follow:




# రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలి

**జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా**

**నల్లగొండ బ్యూరో, జూన్ 16 (వార్తా వేదిక సూర్య )**ప్రజా పంపిణీ వ్యవస్థ (పి. డి. ఎస్) ద్వారా రేషన్ షాపులలో 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేసి, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పౌర సరఫరా ల అధికారి (డీఎస్ఓ)కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబా లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా యని అన్నారు. ప్రజల ఆహార భద్రతకు ప్రజా పంపిణీ వ్యవస్థ కీలకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు, గోధుమలు, సజ్జలు, జొన్నలు, రాగులు, కందిపప్పు, మినపప్పు, శనగపప్పు, కారం పొడి, పసుపు తదితర మొత్తం 14 రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాల డుగు ప్రభావతి మాట్లాడుతూ, ప్రస్తుతం రేషన్ దుకాణాల ద్వారా పరిమిత సరుకులు మాత్రమే అందుతుండటంతో పేద కుటుంబాల పై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది, ప్రతి అర్హులైన కుటుంబానికి నాణ్యమైన సరు కులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రేషన్ షాపులను ప్రజలకు మరింత ఉపయోగకరంగా మార్చేందుకు 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పేద కుటుంబాల జీవన వ్యయం రోజురోజుకు పెరుగుతోందని, రేషన్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ ధర్నాలో మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువుల సరఫరాను అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంట నే స్పందించి ప్రజల ప్రయోజనాలను కాపాడా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమం లో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిట్ట సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి చానా బోయిన నాగమణి, ఎస్కే సుల్తానా, కారంపొడి ధనలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు గోలి వెంకటమ్మ, భవు రోజు ఇందిరా, కౌసల్య, ఫాతిమా, సైదమ్మ, భాగ్య, అలివేలు, శశికళ, వెంకటమ్మ మహిళలు పాల్గొన్నారు.




# చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా వెంకటేశం



**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జూన్ 16 :** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బూరుగు వెంకటేశం ను తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఈ మేరకు చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమ్మోహన్ మంగళవారం ఉత్తర్వులు విడుదల చేశారు. రామన్నపేట పట్టణానికి చెందిన బూరుగు వెంకటేశం రామన్నపేట పట్టణ, మండల పద్మశాలి సంఘం ఏర్పాటు విషయంలో కీలకంగా వ్యవహరించడంతోపాటు సంఘ బలోపేతానికి సాయశక్తుగా చేస్తున్నారు. చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న ఆయనను క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా నియామకం కావడంతో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్, రామన్నపేట కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు జేల్ల వెంకటేష్, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్, నాయకులు రవ్వ నరసింహ, రవ్వ సత్యనారాయణ, మహేశ్వరం అశోక్, కైరంకొండ నందు, చలమల గోపాల్, హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలు సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలి

**– ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ**




**యాదగిరిగుట్ట జూన్ 16 (వార్త వేదిక సూర్య) :** ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు భారత జాతీయ మహిళా సమాఖ్య యాదగిరిగుట్ట మండల మహాసభ మునికుంట్ల నరసమ్మ అధ్యక్షతన గుండ్లపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు అదేవిధంగా చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు దేశంలో రక్షణ లేకుండా పోయిందని, ఎక్కడ చూసినా మహిళలపై లైంగిక దాడులు, హింస వరకట్న చావులు రోజురోజుకు పెరుగుతున్నాయని, మహిళల కోసం ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై దాడులు మాత్రం ఆపడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం వల్ల పేదవారికి అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని దేశంలో ఇప్పటికి 80 కోట్ల మందికి ఆహార పంపిణీ చేయడం జరుగుతుందంటే పేదరికం యొక్క తీవ్రత అర్థమవుతుందని అన్నారు. ఈ మహాసభలో మణికుంట్ల నర్సమ్మ, ఆరె పుష్ప, గడ్డం యాదమ్మ, ఉట్కూరు బాలమణి, ఉపేంద్ర, గుండు మమత, కొన్నే లక్ష్మి, బొజ్జ రేణుక, కొన్నే ముత్తమ్మ, దొమ్మాట జయమ్మ, గౌటి రాజేశ్వరి, వేముల శ్రావణి, బండి లావణ్య, రాచకొండ భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి, భువనగిరి భాగ్యమ్మ, స్వర్గం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ లైన్మెన్ ఎండి నజీర్ మృతి బాధాకరం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ జూన్ 16( వార్తా వేదిక సూర్య): –**చింతపల్లి మండలం ఎం. మల్లేపల్లి గ్రామానికి చెందిన "కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ లైన్మెన్ శ్రీ ఎండి నజీర్ గారి మృతి" పట్ల దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎండి నజీర్ గారి మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ గారు వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నజీర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వారి మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని అన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఎమ్మెల్యే బాలు నాయక్ ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవ రెడ్డి, చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, స్థానిక సర్పంచ్ ముద్దం మల్లేష్, గండు వెంకటయ్య, గండు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# "గృహ కార్మికుల పట్ల గౌరవంతో వ్యవహరించాలి"

**- సిడిపిఓ శైలజ**

**-"అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు తీసుకోవాలి" అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు**




**యాదాద్రి భువనగిరి జిల్లా /వార్త వేదిక సూర్య:-** గృహ కార్మికుల పట్ల యజమానులు గౌరవంగా వ్యవహరించాలని సిడిపిఓ శైలజ అన్నారు. అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆక్షన్ఎయిడ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పని ప్రదేశంలో వేధింపులు లేని సమాజ నిర్మాణానికి అందరం కృషి చేయాలని అన్నారు. మొత్తంగా గృహ కార్మికులలో మహిళలు, పేదలు ఎక్కువ సంఖ్యలో ఉంటారని వీరికి సంక్షేమం, వైద్య సదుపాయాలు అవసరమేనని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కేసులు ఈ శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజు అన్నారు. ఈ సందర్భంగా వివిధ పాలసీల గూర్చి కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శివలింగం మాట్లాడుతూ గృహ కార్మికుల కోసం సమగ్ర చట్టం తీసుకురావాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు.

అలాగే ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యకురాలు లావణ్య, భాస్కర్ నాయక్ ఎలార్పీ ప్రతినిధులు జె. కవిత, టి. చంద్రకళ, జి. శోభారాణి, టి. శిరీష, అనూష తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-** మండల పరిధిలోని చామపూర్ గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి ఓ పాడి ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు యెల్లంల శ్రీధర్ రెడ్డి తన వ్యవసాయ బావి వద్ద ఆవును కట్టివేయగా ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. రోజు వారిలాగే తన వ్యవసాయ బావి వద్ద ఆవును కట్టివేయగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా అవుతున్న వైర్లు తగలడంతో ఆవు అక్కడికక్కడే మృత్యువాత పడింది. చేతికొచ్చిన పాడి ఆవు కళ్లెదుటే మృతి చెందడంతో రైతు శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పాడి ఆవును కోల్పోయి ఆర్థికంగా నష్టపోయిన తనను సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.











Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**